మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :293 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 24-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



# జ-అలర్ట్

## దేశంలో 90 శాతం చెరువులు మాయం

దేశంలో 90 శాతం చెరువులు మాయం అయ్యాయి. చెరువుల సంఖ్య 25 లక్షల నుంచి 2 లక్షలకు పడిపోయింది. 1950లో తలసరి నీటి లభ్యత 5,000 క్యూబిక్ మీటర్లు కాగా.. అది ఇప్పుడు 1,200 క్యూబిక్ మీటర్లుగా ఉంది. సహజ నీటివనరుల అసమర్థ నిర్వహణ, వాతావరణ మార్పులు, పట్టణీకరణ దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో వాటర్ బంకుల్లో నీళ్లు కొనుక్కునే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు.వాన నీటిని ఒడిసివట్టలేకపోతుండడంతోనే డేంజర్ బెల్స్ మోగుతున్నాయంటున్నారు పర్యావరణ నిపుణులు. వాననీటి పరిరక్షణతో పాటు, చెరువులు పునరుద్ధరణ జరగాలంటున్నారు వాళ్లు. అలాగే వాటర్ రీసైక్లింగ్ కూడా పెద్ద ఎత్తున చేపట్టాలంటున్నారు. ఇక పట్టణాలు, కాంక్రీట్ జంగిల్స్‌గా మారుతున్నాయి. దేశవ్యాప్తంగా పట్టణ జనాభా పెరుగుతోంది. దీంతో నీటి అవసరాలు పెరిగిపోతున్నాయి. భూగర్భ జలాలను ఎడాపెడా వాడెయ్యడంతో అవి పాతాళానికి పడిపోయాయి. వీటన్నింటికి సరైన సొల్యూషన్ చూపించకపోతే, భవిష్యత్తులో నీటి చుక్క కోసం యుద్ధాలు తప్పవంటున్నారు ఎక్స్‌పర్ట్స్. గతంలో బోర్లు వేస్తే కొద్ది లోతులోనే నీళ్లు పడేవి. ఇప్పుడు హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో 2 వేల నుంచి 3 వేల అడుగుల లోతు వరకు బోర్లు వేయాల్సి వస్తోందంటున్నారు పర్యావరణవేత్తలు. దీంతో భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోయే ప్రమాదం పొంచి ఉందంటున్నారు.పరిధిలో గతంలో 4 వేల చెరువులు ఉండేవి. వాటి వల్ల భూగర్భ జలాలు పెరిగేవి. ఇప్పుడు ఆ చెరువుల్లో చాలావరకు కబ్జా కోరల్లో చిక్కుకుని మాయమైపోయాయి. ఆ చెరువులను పునరుద్ధరించకపోతే, భవిష్యత్తులో నీటి కష్టాలు మరింత పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కేటీఆర్ మాస్ వార్నింగ్

ఏడాదిలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పదేళ్లలో కేసీఆర్ చేసిన పనులనే ప్రజలు చెప్పుకుంటున్నారన్నారు. తెలంగాణలో మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దేనని జోస్యం చెప్పారు. 75ఏళ్ల దేశ చరిత్రలో కేసీఆరే నెంబర్ వన్ సీఎం అన్నారు కేటీఆర్. సీఎంగా కేసీఆర్ ఫెయిల్ కాలేదన్నారు. కేసీఆర్ కాంగ్రెస్ మోసాల గురించి ముందే చెప్పారన్నారు. ఆయన మాటలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో స్థానిక నాయకత్వం విఫలమైందన్నారు. కేసీఆర్ కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తామని అత్యాశ చూపి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు కేటీఆర్. కరీంనగర్ గడ్డ.. గులాబీ పార్టీ అడ్డా అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదింది కరీంనగరేనన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అన్నారాయన. కార్యకర్తలను వేధించేవారి భరతం పడతామన్నారు కేటీఆర్. కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టిన పోలీసులు రిటైర్ అయినా.. విదేశాల్లో ఉన్నా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తాను కేసీఆర్ అంత మంచోడిని కాదని.. ఎవ్వరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు కేసులను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు కేటీఆర్. వారికి తప్పకుండా పదవులిచ్చే బాధ్యత తనదేనన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ సభకు క్యాడర్ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ఆఖరికి బీఆర్ఎస్ పోరాడితేనే పంటలకు నీళ్లిచ్చిరన్నారు. రేవంత్‌కు మూటలు మోయడం తప్ప పాలన చేతకాదని విమర్శించారు కేటీఆర్. ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతం ఇస్తున్నామని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్.. 5 డీఏలు బాకీ ఉందని ఆరోపించారు.



# ఘోర రోడ్డు ప్రమాదం




సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన చివ్వెంల మండలం బీబీగూడెం శివారులో చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు, కారు బలంగా ఢీకొనడంతో దంపతులతోపాటు ఎనిమిదేళ్ల కుమార్తె, మరో బాలుడు ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఖమ్మం నుంచి సూర్యాపేట వెళ్తున్న బస్సు బీబీగూడెం శివారులో ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. పెద్ద శబ్దం రావడంతో హుటాహుటిన స్థానికులు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి సంబంధించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటీన ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే

2లో

# ఐదవ అతిపెద్ద దేశంగా భారత్..



భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో %ఖీ%25లో భారతదేశ %+ఞా% వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (%×వీఖీ%) విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ %+ఞా% 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. %×వీఖీ% డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది.గత 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తి (%+ఞా%)ని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని %×వీఖీ% డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా %+ఞా% 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో %+ఞా% పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. %×వీఖీ% డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ %+ఞా% సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్

2లో

# ఐపీఎల్ మ్యాచ్.. బ్లాక్ టికెట్ల దందా..



హైదరాబాద్, మార్చి 23 : ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో బ్లాక్ టికెట్స్ దందాపై రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అయినా ఉప్పల్‌లో భారీగా బ్లాక్ టికెట్స్ దందా నడుస్తోంది. శని, ఆదివారాల్లో 19 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 45 బ్లాక్ టికెట్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ముగ్గురిని, ఆదివారం 16 మందిని అరెస్ట్ చేసినట్లు రాచకొండ పోలీసులు వెల్లడించారు. వారిలో నలుగురి నుంచి 15 టికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు మహేశ్వరం ఎస్‌వోటీ పోలీసులు తెలిపారు. అలాగే దేవేందర్ అగర్వాల్ నుంచి 2, గుగులోతు రాకేష్ నుంచి 4, భానోత్

2లో

# హైదరాబాద్‌లో డీలిమిటేషన్ సమావేశం..




హైదరాబాద్: డీలిమిటేషన్ పై ఏప్రిల్ 14న హైదరాబాద్ లో సమావేశం జరగనుంది. నియోజకవర్గాల పునర్ విభజనపై తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున సమావేశం జరగనుంది. భావ సారుప్యత కలిగిన రాష్ట్రాలు, నాయకులు, సామాజిక కార్యకర్తలను ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఏప్రిల్ 14న సమావేశం తర్వాత పరేడ్ గ్రౌండ్స్‌లో బహింగ సభ నిర్వహిస్తారు. జనాభా ప్రాతిపదికన లోక్ సభ నియోజకవర్గాల పునర్ విభజన జరిగినట్లు అయితే దక్షిణాది రాష్ట్రాలు పూర్తిగా నష్టపోతాయని, ఉత్తరాదిన ఉన్న కొన్ని రాష్ట్రాలు కూడా నష్టపోతాయి. ఈ క్రమంలో ఈ అంశంపై సానుకూలంగా పార్టీలు, ఆ పార్టీల అగ్రనేతలు, ముఖ్యమంత్రులను

2లో

# ఘోర రోడ్డు ప్రమాదం

క్షతగాత్రులను ఏరియా ఆస్పత్రికి తరలించారు. బస్సు, కారు రెండు వేగంగా రావడం, మూల మలుపు తీసుకొనే క్రమంలో కారు అదుపు తప్పి బస్సును ఢీకొట్టిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జయింది.తొర్రూరు మండలం కాంటెయ్యపాలెంకు చెందిన గడ్డం రవీందర్ (34) అతని భార్య రేణుక (28), వారి కూతురు రిషిత(8) అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలంలో కారులో నుంచి మృతదేహాలను అతికష్టం మీద బయటకు తీసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇప్పటికే వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. అయితే, కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కారు వేగంగా రావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందా? బస్సు వేగంగా రావడం వల్లా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు రవీందర్ హైదరాబాద్‌లో నివాసం ఉంటూ కారు డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. కారులో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ఐపీఎల్ మ్యాచ్.. బ్లాక్ టికెట్ల దందా..

యాకుబ్ నాయక్ నుంచి 2 టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎల్బీనగర్ పోలీసులు చెప్పారు. ఇక కార్తీక అనే వ్యక్తి నుంచి 3, అప్పల సురేష్ దాస్ నుంచి 2 టికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు మల్కాజిగిరి పోలీసులు పేర్కొన్నారు. మ్యాచ్ నేపథ్యంలో బ్లాక్ టికెట్ల విక్రయం జరగకుండా రాచకొండ పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు.మరోవైపు కాసేపట్లో హైదరాబాద్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో హైదరాబాద్ సన్ రైజర్స్ ఢీ కొట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం వద్ద అభిమానుల కోలాహలం ప్రారంభమైంది. ఉప్పల్ స్టేడియం పరిసరాలు ఆరెంజ్ రంగు సంతరించుకొంది. ఇక ఐపీఎల్ 18వ సీజన్‌లో ఉప్పల్ స్టేడియంలో మెదట మ్యాచ్ ప్రారంభంకానుంది. సొంత గడ్డపై ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌ను హైదరాబాద్ సన్ రైజర్స్ ఆడుతోన్నారు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై సన్ రైజర్స్‌కు మంచి రికార్డ్ ఉ ఒదన్న సంగతి అందరికి తెలిసిందే.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి - పులిగిల్ల వీరమల్లు యాదవ్

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 23) రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువును పెంచాలని టిపిసిసి అధికార ప్రతినిధి పులిగిల్ల వీరమల్లు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కోసం నిరుద్యోగులు అధిక సంఖ్యలో మీసేవలో దరఖాస్తు చేసుకున్నారని, సకాలంలో కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందక ఇబ్బంది పడుతున్నారని, మండల కార్యాలయాలలో దరఖాస్తులు అధికంగా ఉండడంతో వాటిని పరిశీలించడానికి అధికారులకు సమయం సరిపోకపోవడంతో ఆలస్యమవుతున్నందున దరఖాస్తు గడువును ఏప్రిల్ 30 వరకు పెంచాలని కోరారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 23)ఇటీవల అకాల మరణం చెందిన డి కొత్తపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మర్రిపల్లి శ్రీనివాస్ కు అతని పదవ తరగతి 2003 బ్యాచ్ స్నేహితులు ఆదివారం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 31 వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి మిత్రులు కె .సురేష్ ,జి.చంద్రకాంత్, కె చందర్,ఎస్.రామకృష్ణ, ఎల్ .అంజయ్య, డి ..లింగయ్య,జి . శ్రీను,ఎల్ . లింగయ్య, ఎ.రవి,కె. లింగయ్య, పి . లింగమల్లు,ఎ . మల్లయ్య, బి .నరేష్, టి .బాలరాజు, ఆర్ .ఖాజమ్మ, కె .సునీత, ఎస్ .రాములు ,ఎస్ .వీరయ్య సి హెచ్ .సైదులు,బి . ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ అతిపెద్ద దేశంగా భారత్..

కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ %+ఞా% వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ %+ఞా% వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న %×వీఫీ% డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక %శ% పోస్ట్ ద్వారా పంచుకున్నారుఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది.

# హైదరాబాద్‌లో డీలిమిటేషన్ సమావేశం..

హైదరాబాద్ సమావేశానికి పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అంతేకాకుండా వివిధ రంగాలకు చెందిన మేధావులను కూడా పిలవాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. మరి ఈ సమావేశానికి బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ వస్తారా.. రారా.. అన్నది సందిగ్ధం.. కాగా డీలిమిటేషన్ పై రెండో సమావేశం తెలంగాణలోని హైదరబాద్‌లో నిర్వహిస్తామని నిన్న (శనివారం) చెన్నైలో జరిగిన డీలిమిటేషన్ సమావేశంలో తమిళనాడు సీఎం స్టాలిన్ అన్నారు. స్పందించారు. “ఈ పుణ్యభూమి అంబేద్కర్ మహనీయుడు రాసిన రాజ్యాంగం వల్ల సమాఖ్య స్ఫూర్తిని, సామాజిక న్యాయాన్ని, సమాన హక్కులను పొందింది. రాజ్య విస్తరణ కాంక్ష, రాజకీయ ప్రయోజన ఆకాంక్షతో డీలిమిటేషన్‌ను అస్త్రంగా ప్రయోగించి వీటిని విచ్ఛిన్నం చేస్తామంటే మౌనంగా ఉండలేం. ఉత్తరాదిని గౌరవిస్తాం.. దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడం” అని స్పష్టం చేశారు. ఈ ధర్మ పోరాటానికి చెన్నై శ్రీకారం చుట్టిందని, న్యాయం జరిగే వరకు, ధర్మం గెలిచే వరకు హైదరాబాద్ ఆకారం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బత్తిని రాజు గౌడ్ కి గౌరవ డాక్టరేట్ ప్రదానం




హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): సామజిక సేవకుడు బత్తిని రాజు గౌడ్ సేవలను అంతర్జాతీయు పీస్ విశ్వవిద్యాలయం గుర్తించి పాండిచ్చేరి తమిళనాడు పట్టణంలో ఆదివారం గౌరవ డాక్టరేట్ అందజేసింది.విశ్వవిద్యాలయఇంచార్జిప్రతినిధులు, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ చల్లాద్రి వైస్ ఛాన్సర్
డాక్టర్ ఏ ప్రబోధ్ రాజేంద్రన్ చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా , యు ఎన్ ఐ పి సిడాక్టర్ డి లక్ష్మీ కాంతం చైర్మన్, ఎస్ హెచ్ ఆర్ డి ఓ సి డాక్టర్ వల్లపొడి వెంకటరత్నం డైరెక్టర్ ఎన్ఆర్ఓ, గార్లు రాజు గౌడ్ కి పట్టాని అందజేశారు. బత్తిని రాజు గౌడ్ చేపడుతున్న పేదలకు సాయం , విద్యార్థులకు చేయూత , వృద్దులకు ఆసరా తదితర పనులను పరిశీలించి గౌరవ డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. సమాజ అభివృద్ధికి సహకరించిన రాజు గౌడ్ పనితీరు అభినందనీయమని అతిథులుఅభినందించారు. ఈ సందర్బంగా డా. రాజు గౌడ్ మాట్లాడుతూ అవార్డులు ఆభరణం కాదనిమరింతబాధ్యతను పెంచుతాయన్నారు. ఈఅవార్డుఅందించినందుకు విశ్వవిద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటివారికిసాయమందించడమేతనలక్ష్యమన్నారు మానవ సేవయేమాధవ సేవ అని అన్నారు.

# చక్రయ్య కుటుంబాన్నిపరామర్శించిన తీగల గిరిధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 23:తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ ప్రత్యర్థుల దాడిలో గాయాలపాలై సూర్యాపేట ఏరియా హాస్పిటల్ లో మృతి చెందిన మెంచే చక్రయ్య కుటుంబాన్ని ఆదివారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని ధైర్యంగా ఉండాలని తెలియజేసి 30,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వీరన్న, అనంతుల శ్రీనివాస్, కనకటి పళ్ళ వెంకన్న, ఆగా రెడ్డి, మాతంగి వెంకన్న ,మల్లేష్, నరేష్, మల్లయ్య, శ్రీశైలం, రాము, శ్రీధర్, లింగయ్య, వెంకన్న, మరియు చక్రయ్య కుటుంబ సభ్యులు మేంచు జయమ్మ గుణగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, పి డి ఎస్ యు, పి ఓ డబ్ల్యు, పి వై ఎల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 23: నిజమైన స్వాతంత్ర్యం కోసం ఉద్యమించి తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్లో భగత్ సింగ్,రాజగురు, సుఖ్ దేవు ల 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్, పీఓడబ్ల్యూ, పిడిఎస్యు, పివైఎల్ ఆధ్వర్యంలో వాళ్ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం యుక్త వయసులో ఉన్న భగత్ సింగ్ లాంటి వారు అనేక మంది విప్లవ వీరులు ఉరికంబానికేక్కడం జరిగిందని అన్నారు. తెల్ల దోరలు వెళ్లి నల్ల దోరలు గద్దెనెక్కే బూటకపు స్వతంత్రం వద్దు అంటూ గర్జించి సామ్యవాద, సోషలిస్టు దేశం కావాలంటూ నినదించిన మహా గొప్ప వీరులని అన్నారు. కులం, మతం వద్దు అంటూ అందరూ సమానమే అంటూ సమ సమాజం కోసం కలలుగన్న మహా గొప్ప వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. నేడు దేశంలో మత కల్లోలాలు సృష్టిస్తూ దేశాన్ని రక్తపాతంలోకి కేంద్ర ప్రభుత్వం నెట్టుతుందని ఆరోపించారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ల మధ్యన విభేదాలు,గొడవలు సృష్టించి తమ స్వార్థం కోసం యువతను పక్కదారి పట్టించడం జరుగుతుందని అన్నారు. దేవుని పేరుతో రాజకీయం చేస్తూ ఆదాని, అంబానీ లాంటి వాళ్లకు వేలకోట్ల రూపాలు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా యువత, విద్యార్థులు ఆలోచించి కుల, మత, దోపిడి లేని నవ సమాజాన్ని నిర్మించుకునే బాధ్యత తమ పై ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పివైఎల్ జిల్లా నాయకులు పరశురం, పిడిఎస్యు జిల్లా నాయకులు విజయ్, పార్టి డివిజన్ నాయకులు ఎస్కే. సయ్యద్, చిత్తలూరు లింగయ్య, పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, వీరబాబు, నవీన్ రెడ్డి, సత్తి రెడ్డి,సుధాకర్,రమేష్,పద్మ,కల్పన,లక్ష్మి ,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడికి బయలుదేరి వెళ్లిన పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి (నమస్తే హైదరాబాద్) ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ ఉదయ భాను చిబ్ గారి పిలుపు మేరకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి గార్ల సూచన మేరకు మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి గారి పిలుపు మేరకు ఈ నెల 25వ తేదీన జరగబోవు పార్లమెంట్ ముట్టడికి పాలకుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో డిల్లీకి బయలుదేరి వెళ్లిన పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ధరావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు. డిల్లీకి వెళుతున్న వారిలో పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ అభిరామ్ ఉన్నారు.

# ఘట్ కేసర్ లోభగత్ సింగ్ కు సీపీఎం ఘన నివాళులు



ఘట్కేసర్ మార్చ్ 23 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోభారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ(ఎం), ఘట్ కేసర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దేశ స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే పోరాడి ఉరి కంబాన్ని ముద్దాడిన అమరులైన విప్లవ కెరటాలు కామ్రేడ్ భగత్సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ గార్ల 94 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సీపీఎం సీనియర్ నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్ సబిత లు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్గురు సుద్దేవ్ గార్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారు మాట్లాడుతూ
స్వతంత్ర సమర యోధులైన దేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన చిన్న వయసులోనే ఉరికోయాలను ముద్దాడిన మహనీయులు కామ్రేడ్ భగత్ సింగ్ సుఖదేవ్ రాజగురు సంపూర్ణ స్వతంత్ర కావాలని విప్లవ వర్ధిల్లాలి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ అందరిని రాజకీయ ఆర్థిక సామాజిక అసమానతలు లేని దేశం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో వ్యతిరేకంగా మహనీయులంతా పోరాటం చేసారు, ఈ దేశ ప్రజలు గుండెలలో చెరగని ముద్ర వేశారని అన్నారు. నేటి యువత జాతీయ ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాల, కులాల మధ్య చిచ్చు పెడుతూ పరిపాలిస్తుందని అదేవిధంగా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. దానికి వ్యతిరేకంగా నేటి యువత జాతీయ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమాలు విప్లవోద్యమాలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అందరికీ ఉచిత విద్య ఉచిత వైద్యం సమానత్వం కోసం సమ సమాజం కోసం యువత కామ్రేడ్ భగత్ సింగ్ , రాజ్గురు, సుక్ దేవ్ గార్ల స్ఫూర్తితో మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి పోచయ్య, బి సునీత దేవి, చింతల అనిల్, శ్రీను, సునీత, అర్చన, సంజన ,షారుణ్, దేవకి , లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం ప్రొఫెసర్ భాగవతుల సేతురాం ఆధ్వర్యంలో ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు "భాగవతుల రామ కోటయ్య " శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో అడుగులు, కౌతం, నమశ్శివాయతేయ్, రామాయణ శబ్దం, జనుత శబ్దం, యనగా మనసు, జయలక్ష్మి, కొమ్మురో, తరంగం, భామాకలాపం అంశాలను లక్ష్మి భావన, శ్రీకృతి, ధన్యశ్రీ, శివాంజలి,శృతి, అన్విక, వైష్ణవి, చార్వి కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# కార్పరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ,హెచ్ఎంటి స్వర్ణపూరి కాలనీలలో రూ. 1 కోటి 26 లక్షల 80 వేల రూపాయల తో నూతన సీసీ రోడ్ల పనులకు స్థానిక నాయకులతో కలసి పిఏసీ చైర్మన్, శాసన సభ్యుడు ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.డివిజన్ లో మౌలిక వసతులు అనేవి కాలనీలు, బస్తీల అభివృద్ధికి సూచికను తెలియజేస్తాయని అన్నారు, ప్రజలకు నిత్యం అవసరమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, కరెంటు వంటి కనీస నిత్యావసర మౌలిక వసతులు ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.శ్రీ సాయి నగర్ కాలనీ లో రూ.38.00 లక్షలు,డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ లో రూ.44.80 లక్షలు ,3. హెచ్ఎంటి స్వర్ణపూరి కాలనీలో రూ.44 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.....

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ లోని అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ అన్ని రకాల వైద్య సేవలతో కూడిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ,ఆర్థో,ఈసీజీ ,ఈ ఎన్ టి , పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు.సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, నాయకులు రఘునాథ్ రెడ్డి, పాండు ముదిరాజ్,నరేందర్ బల్లా, అశోక్, రాజు,పురుషోత్తం తివారి, దినేష్ వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ డివిజన్ లో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : చందానగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని రూ.కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఆదివారం డివిజన్ వివిధ ప్రాంతాల్లో రూ. 2 కోట్ల 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్య మిస్తున్నామని చెప్పారు.దీప్తి శ్రీ నగర్, శాంతి నగర్,కెఎస్ఆర్ ఎన్క్లేవ్ కాలనీ లలో రూ.1 ఒక కోటి.25 లక్షలు,వేముకుంట , సత్య ఎన్క్లేవ్ లో రూ98.00 లక్షలతో పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెట్టు కూలిపోతే ఎవరు పట్టించుకోరా - కొమ్మిడి మహిపాల్ రెడ్డి

ఘట్కేసర్ మార్చ్ 23 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పక్కన మొన్న పడ్డ భారీ వర్షం కారణంగా చెట్టు విరిగి రెండు రోజులు అవుతున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి వెళ్లి చెట్టును బిజెపి కార్యకర్తలతో కలిసి తొలగించారు. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు, స్థానికులు ఇబ్బంది చెందుతున్నారని చెట్టు కూలి రెండు రోజులైనా ఆ చెట్టును తొలగించలేదని, ఈ మార్గంలో కార్లు, స్కూల్ బస్సులు అతికష్టం మీద ముందుకు వెళ్తున్నాయని స్థానికులకు ఇబ్బందిగా కలగకుండా ఉండేందుకు తామే స్వయంగా తొలగించానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ అధ్యక్షులు హనుమాన్, మాజీ ప్రధాన కార్యదర్శి రామతీర్థ, వీరేశం, కట్ట మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# దేవన్నపేట పంపు హౌస్ లను పరిశీలించిన మాజీ మంత్రి ఎరబెల్లి దయాకర్ రావు

## పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని కోరిన మాజీమంత్రి స్పందించిన అధికారులు

నమస్తే హైదరాబాద్: దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా వరంగల్, హనంకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ,సిద్ధిపేట ,సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 5 లక్షల 57 వేల ఎకరాలకు 2 పంటలకు సాగు నీరు ఇచ్చేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేశారు. దేవాదుల మూడవ దశ కింద 14 వందల 94 కోట్లతో రామప్ప చెరువు నుండి ఉనికిచెర్ల కు టన్నెల్, దేవన్నపేట వద్ద పంపు హౌస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలుగా పనులు ముందుకు సాగాక కనీసం మోటార్ల బిల్లులు 4 నెలలు గా పెండింగ్ లో పెడితే అవి నడవని పరిస్థితి ఉంది.దేవన్నపేట పంప్ హౌస్ వద్ద ఉన్న భారీ సామర్థ్యం గల మోటార్లు పరిశీలించి అక్కడ ఉన్నా లిఫ్ట్ అడ్వాయిజార్ పెంటా రెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఇ వెంకటేశ్వర్లు వారిని కలిసి ఇప్పటికే వేల ఎకరాలు ఎండిపోయి రైతులు ఆగం అయ్యారని మిగిలి ఉన్న కొద్ది పాటి పంటలకైనా నీళ్లు ఇవ్వాలని కోరగా స్పందించిన అధికారులు రేపటికల్ల పంపులు స్టార్ట్ చేసి నీళ్లు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ మోటార్లు ఆన్ చేయడానికి సాంకేతికంగా నిపుణులు ఆస్ట్రియ దేశం నుండి వచ్చిన ఆండ్రిడ్జ్ కంపెనీ ఇంజనీర్స్ తో మాట్లాడి పనులు వేగవంతం చేయాలనీ కోరారు. రైతులకు సాగు నీరు అందించి , ఎండిన ప్రతీ పంటకి నష్ట పరిహారం ఇవ్వాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి , మరియు ఉమ్మడి వరంగల్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రైతు కోర్డినేటర్ నాగుర్ల వెంకన్న, నిమ్మగడ్డ వెంకన్న,మాజీ కార్పొరేటర్లు చింతల యాదగిరి,రాజు నాయక్, పాల్గొన్నారు.





# విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి..

నమస్తే హైదరాబాద్ :

“విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి”లి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా “ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్” మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు లు యువతకు ఆదర్శం వారి స్ఫూర్తితో పాలకవర్గాలపై విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు, సమీర్,చందు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు చరణ్ గౌడ్, తేజ, మురారి, గాయత్రి,శిరీష, మౌనిక, కవిత, తదితరులు పాల్గొన్నారు.



# డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫా నిత్యావసర సరుకుల పంపిణీ...

నమస్తే హైదరాబాద్ :

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త %దీ = ూ% జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్దుల్లా వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు గారు మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి గారు మాజీ జడ్పిటిసిలు సుబ్బూరి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్ , అతికం లక్ష్మీనారాయణ , బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, భువనగిరి టౌన్ పార్టీ అధ్యక్షులుఏ వి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్ తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్ అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరగంటి రమేష్ గౌడ్ , కుతాటి సురేష్ ,వల్లపు విజయ్ కుమార్ , పల్లెపాటి రవికుమార్ రాంపల్లి బాతుకు అశోక్ మరియు మాజీ వార్డు సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరీ సోదరిమణులు మరియు





# మానవ జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్

## దక్షిణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్




నమస్తే హైదరాబాద్ : మానవ జీవితాలను మాదకద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్ చిన్నాభిన్నం చేస్తున్నట్లు దక్షిణాది రాష్ట్రాల మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉమాశంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాల వద్ద మానసిక వైద్యుల సంఘం, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా, రాష్ట్ర శాఖ అధ్యక్షులు అశోక్ చందాని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసై యువత పక్కదారి పడుతుండడం దురదృష్టకరం కాగా, ప్రాథమిక స్థాయి నుండే అవగాహన కలిగిస్తూ వాటి బారిన పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఇందుకోసం కఠిన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉండడంతో పాటు జరిగే నష్టాన్ని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని కోరారు. శిక్షణ పొందుతున్న మానసిక వైద్యులు అప్రమత్తంగా ఉంటూ ఈ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా వైద్య వృత్తిలో నూతన చికిత్స విధానాలు ఉత్తేజ పరుస్తాయని, అయితే గత మూడేళ్లుగా ఉత్తమ రాష్ట్ర శాఖగా గుర్తింపు పొందడం మంచి పరిణామని స్పష్టం చేశారు. యువ మానసిక వైద్యుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో సేవలందించేందుకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మానసిక వైద్యులకు విద్య అవగాహన, వృత్తి నైపుణ్యానికి గొప్ప వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ యాకయ్య, ఒరిస్సా రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కర్, ప్రముఖ మానసిక డిపుణులు డాక్టర్ ఎర్ర శ్రీధర్, డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ ఆకుల విశాల్, డాక్టర్ పోరండ్ల కిషన్, డాక్టర్ మన్మోహన్ రాజ్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ అనిత, డాక్టర్ ఫణికాంత్, డాక్టర్ శరణ్య, కళాశాల సీఈఓ దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

## టీవీ ఎస్ ఎక్సెల్ వాహనాన్ని వెనుకనుండి ఢీ కొట్టిన షిఫ్ట్ కార్ ఘటనలో ఒక వ్యక్తికి గాయాలు

నమస్తే హైదరాబాద్ : కారు ఢీకొని ఒక వ్యక్తికి గాయాలు అయిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తి రెడ్డి గూడెం గ్రామంలోని శ్రీ దుర్గా వైన్స్ ఆవరణలో చోటు చేసుకుంది . రాయగిరి వైపు నుండి వస్తున్న టీ ఎస్ 05 ఈకే 6697 నంబర్ గల తెలుపు రంగు షిఫ్ట్ కార్ వైన్స్ ఆవరణలో టీ ఎస్ 30 సీ 8074 నంబర్ గల టీవీ ఎస్ ఎక్స్ ఎల్ నీ ఢీకొట్టింది.ఈ ఘటనలో టివి ఎస్ వాహనంపై ఇద్దరు ప్రయాణిస్తుండగా ఒకరు సురక్షితంగా బయటపడగ చాడ గ్రామానికి చెందిన సొప్పరి లింగయ్య (50) కి గాయాలయ్యాయి,స్థానికులు అంబులెన్స్ సమాచారం అందివ్వగా రావడానికి సమయం పడుతుందని స్థానికులు ప్రైవేటు వాహనంలో అంబులెన్స్ కు ఎదురుగా వెళ్లి కాటేపల్లి గ్రామం వద్ద అంబులెన్స్ లో ఎక్కించి భువనగిరి ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. ఢీకొట్టిన కారు పల్టీ ముత్తిరెడ్డిగుడెం గ్రామంలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదానికి కారణమైన షిఫ్ట్ కారు వైన్స్ వద్ద టీవీఎస్ ఎక్సెల్ నీ ఢీకొట్టి ఆపకుండ అలానే వెళ్లిపోయింది .రోడ్డు ప్రమాదానికి తనే కారణం అయ్యానని గ్రహించిన డ్రైవర్ అతివేగంగా వెళుతూ తప్పించుకోవాలనే ప్రయత్నంలో ముత్తిరెడ్డిగూడెం గ్రామ శివారులో మూలమలుపు వద్ద ఏకు చంద్రారెడ్డి ఇంటి ఆవరణలో కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఘటనకు కారణమైన కారులో డ్రైవర్ ఒక్కరే ప్రయాణిస్తున్నారు. అతనీ పెరు పసుపులేటి సురేష్ మోత్కూర్ కి చెందిన వాడిగా సమాచారం, అతడు విద్యుత్ శాఖలో ఆర్టిజన్ గా విధులు నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. కారు పల్టీ ఘటనలో డ్రైవర్ కి స్వల్ప గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.







## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన 10వ2000-2001 విద్యార్థులు

నమస్తే హైదరాబాద్ : ఆత్మకూరు గ్రామం ఇందిరా నగర్ కాలనీ వాసులు రాగటి ఆదినారాయణ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తూ అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుండగా మృతుడు ఆదినారాయణ పదో తరగతి స్నేహితులు 2000-2001 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు వారు 70,000 రూ.లు నగదు ఆర్థిక సహాయాన్ని అందచేసి ప్రగాఢ సానుబూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో చెరుకు వెంకటేశ్వర్లు, రాగటి సత్యనారాయణ, యేలగంధుల శ్రీనివాస్, ఎద్దు మచ్చగిరి, యాస రవి, మురారిశెట్టి వేంకటేశ్వర్లు, పొన్నబోయిన మహేష్, కుర్రేముల ప్రసాద్, బూడిద రాజు, మేకపోతుల స్వామి, బబ్బురి నాగరాజు, మహేశ్వరం అనంద్, వెల్మకన్నె ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కెసిఆర్ పై...

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతు సంపూర్ణ మద్దతు

# మంత్రి పొన్నం ప్రభాకర్

నమస్తే హైదరాబాద్ :

మాజీ సీఎం కెసిఆర్ పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రకు ఆదివారం షామీర్ పేట శివారులో సంఘీభావం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, వివిధ శాఖలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేస్తే ఎంతటి వారైనా బాధ్యులు కావాల్సిందేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం కెసిఆర్ కు తగదని హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆయన అనడం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు. గజ్వేల్ మాజీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట గజ్వేల్ లో చేపట్టిన పథకాల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కెసిఆర్ న్యాయం చేయాలన్నదే తన డిమాండ్ అని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యేగా కేసీఆర్ అండగా నిలవాలని, నిర్వాసితుల పేరిట దోచుకున్న నిధులపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కెసిఆర్ ఫా%శీ%హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలని, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని, తద్వారానే తాను పొందిన రూ 58 లక్షలు జీతభత్యాలకు న్యాయం జరుగుతుందని, స్పందించని పక్షంలో కేసీఆర్ ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేస్తూ సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు. కాగా నర్సారెడ్డి, అంక్షారెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్రకు కార్పొరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, వెన్నెల, పిసిసి ప్రతినిధి హరి వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూ%శీ%రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ జంగం రమేష్ గౌడ్ ఊడెం శ్రీనివాస్ రెడ్డి, అజ్గర్ , శ్రావణ్ గుండు లక్ష్మణ్ కొడకండ్ల బాలు దప్పు గణేష్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.



# దేశ స్వాతంత్రంకోసం ఉరికంభమెక్కిన యోధుడు భగత్ సింగ్

## సిపిఎం వరంగల్ జిల్లా నాయకుడు భూక్య సమ్మయ్య



నమస్తే హైదరాబాద్ :

భారతదేశం తెల్లదొరల అణిచివేతలో మగ్గిపోయి ఈ దేశంలోని ప్రజానీకం బ్రిటిష్ వాళ్ళ దాడుల్లో లక్షలాది మంది ప్రజలు నేలకొరిగారని దేశ ప్రజల రక్త మాంసాలను బ్రిటిష్ వాళు ్ళ ఆస్తులుగా మనసుకు దేశంలోని ప్రజలందరినీ బానిసలుగా చేస్తుంటే బ్రిటిష్ వాళ్ళ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం ఎదురొడ్డి పోరాడిన యోధులలో అతి ముఖ్యమైన వాడు బ్రిటిష్ త దొరలను గడగడలాడించిన యోధుడు బ్రిటిష్ పార్లమెంటుపై బాంబు విసిరిన వీరుడు భగత్ సింగ్ అని దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి న భగత్ సింగ్ గారి ఆశయాలనుఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఇప్పుడున్న యువత పోరాటా లు ఉద్యమాలను కొనసాగించాలని సిపిఎం జిల్లా నాయకుడు భూక్య సమ్మయ్య పిలుపునిచ్చారు ఈరోజు ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి ని జరుపుకోవడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్ననాటి నుండే అన్యాయాన్ని ఎదిరిస్తూ బానిసత్వానికి వ్యతిరేకంగా నిలబడాలని కోరుకునేవాడని ఆ వెలుగులోనే తన చదువు తన ప్రయాణం ఈ దేశ ప్రజల రక్షణ కోసం తన ప్రాణాన్ని కూడా సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా అనేక రకాలైన నిరసన ఆందోళన కార్యక్రమాలు చేసేవాడని దేశ స్వాతంత్రం కోసం జరిగిన ప్రతి పోరాటంలో భగత్ సింగ్ పాత్ర ఉందని తను యువకులను చేరదీసి బ్రిటిష్ వ్యతిరేక సంఘాలను పెట్టి వారిని చైతన్యపరిచి యువకుల ఆలోచన లోపల విప్లవ భావాలను విప్లవ భావజాలాన్ని విస్తరించేలాగా తను పనిచేశాడని భగత్ సింగ్ సహచరులు రాజగురు సుఖదేవులు వారిని కూడా అదేరోజు ఉరితీసారని అన్నారు ముగ్గురు విప్లవ వీర కిశోరాలు నేలకొరిగిన సందర్భం వారి మరణానంతరం దేశంలోపల యువత చైతన్యాన్ని ప్రదర్శిస్తూ భారతదేశమంతటా యువత నడుము కట్టి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలను నడిపి చివరకు 1947లో స్వాతంత్రాన్ని సాధించారు ఎంతోమంది స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ చేసిన ప్రాణ త్యాగం దేశ ప్రజలలో ఒక చైతన్యాన్ని రగిలిందని అన్నారు ఈనాటి పాలకవర్గాలు ప్రజల శ్రమను వారి శ్రమశక్తిని తక్కువ చేసి చూసే ధోరణి ఉందని ఈ దేశంలోని రైతాంగం పంటలు పండించడానికి పెట్టుబడులు పెట్టి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక అలాగే మార్కెట్ దోపిడీకి గురి అవుతూ దేశంలో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఈ దేశంలోని పాలకవర్గాలకు చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు అలాగే ఈ దేశంలో వ్యవసాయ కార్మికులు అత్యధిక సంఖ్యలో ఉన్న వారి సంక్షేమం కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేదరికం రూపు మాపలేదని అన్నారు అలాగే కార్మిక చట్టాలను సవరిస్తూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చట్టాలను సైతం రద్దు చేశారని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు సరైన పనులు దొరకక పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి కుటుంబాలను వదిలేసి జీవిస్తున్నారని బ్రిటిష్ వాడి దగ్గర నుండి స్వతంత్రం వచ్చిన మళ్లీ నల్లదొరల పరిపాలన కొనసాగుతుందని వీరి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా లేరని పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు పెద్ద వ్యాపార వర్గాలు మాత్రమే సంతోషంగా ఉంటున్నారని పేదలకు మాత్రం కష్టాలే ఉ ంటున్నాయని పేదల కష్టాలు పోవాలన్న నల్ల దొరల పరిపాలన సామ్రాజ్యవాదులకు తొత్తులుగా ఉన్నటువంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్న మరో స్వతంత్ర పోరాటం ఈ దేశంలోని యువతరం చేస్తే తప్ప ఈ సమస్యలకు పరిష్కారం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ముంజల సాయిలు మండల నాయకులు కుదురుపాక రాములు కొత్తపల్లి రాజేందర్ మన్నూరు సుధాకర్ సాంబయ్య అల్లూరు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ ప్రతిష్టను మరింత పెంచుదాం

## : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ..



నమస్తే హైదరాబాద్ :

మహబూబ్ నగర్ పట్టణం షాలీమార్ ఫంక్షన్ హాల్

మహబూబ్ నగర్ ప్రతిష్టను మరింత పెంచుదాం : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మహబూబ్ నగర్ ప్రతిష్టను మరింత పెంచుదాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరులకు, ఎమ్మెల్యే గారు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రత్యేక నమాజు అనంతరం ఆయన ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలు విరమింపచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పండుగలు పర్వదినాలు వేడుకలను ఘనంగా జరుపుకుందాం అని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ నుంచి మునిసిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ను అందరం కలిసి స్వచ్ఛ పట్టణంగా అభివృద్ధి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ఉపాధ్యక్షుడు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సద్దార్ ఖాసీ గౌస్, రీగల్ రహెమాన్, మజీద్ బాయ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జాకీర్, బుద్దారం సుధాకర్ రెడ్డి, అజ్మత్ అలి, టంకర కృష్ణయ్య యాదవ్, ఫైసల్, ఏర్పుల నాగరాజు, ఇసాఅమోధి , నవనీతమ్మ, మథీన్, మోయిజ్, ఇమ్రాన్, చర్ల శ్రీనివాసులు, పీర్ మహ్మద్ సాదిక్, ప్రశాంత్ , డిఎస్పీ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు అప్పయ్య, ఎజాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్టను మరింత పెంచుదాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరులకు, ఎమ్మెల్యే గారు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ప్రత్యేక నమాజు అనంతరం ఆయన ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలు విరమింపచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పండుగలు పర్వదినాలు వేడుకలను ఘనంగా జరుపుకుందాం అని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ నుంచి మునిసిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ను అందరం కలిసి స్వచ్ఛ పట్టణంగా అభివృద్ధి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ఉపాధ్యక్షుడు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సద్దార్ ఖాసీ గౌస్, రీగల్ రహెమాన్, మజీద్ బాయ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జాకీర్, బుద్దారం సుధాకర్ రెడ్డి, అజ్మత్ అలి, టంకర కృష్ణయ్య యాదవ్, ఫైసల్, ఏర్పుల నాగరాజు, ఇసాఅమోధి , నవనీతమ్మ, మథీన్, మోయిజ్, ఇమ్రాన్, చర్ల శ్రీనివాసులు, పీర్ మహ్మద్ సాదిక్, ప్రశాంత్ , డిఎస్పీ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐలు అప్పయ్య, ఎజాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

NH paper 24-03-25 (4).pmd 5 3/24/2025, 2:44 AM

# కవులకు అధ్యయనం అత్యవసరం




నమస్తే హైదరాబాద్ : :సాహిత్య రంగంలో రాణించాలనుకునే కవులు,రచయితలు తప్పనిసరిగా అధ్యయనం చేయాలి అప్పుడే వారిలో సాహిత్యం పట్ల సరైన అవగాహన ఏర్పడుతుందని,భాష,భావం బలంగా చెప్పే అవకాశం దొరుకుతుందని,పరిశీలనా దృష్టితో చదివి అవగాహన చేసుకుని నిర్దిష్టమైన భావాలతో తమ కలాన్ని బలంగా వినిపించినప్పుడే సాహిత్య రంగంలో నిలుదొక్కుకోగలరని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు అన్నారు.వేమన కవితామయం,తపస్వీ మనోహరం సంయుక్తంగా నిర్వహించిన కవితా సంపుటాల పురస్కారాల ప్రదాన సభ శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటైంది.ఈ సభకు ముఖ్య అతిథిగా ఆయన ప్రసంగించారు.

విజేతలు:

పద్మావతి రాంభక్త ( మెతుకు వెలుగులు), యాములపల్లి నరసిరెడ్డి (శిలావృక్షం),వైరాగ్యం ప్రభాకర్ (ఆకాశమంత),బగాది వెంకటరావు (బగాది బాసలు),వైతాళీయ కుచేలోపాఖ్యానం( మంత్రవాది వీర వెంకట సత్యనారాయణ,కడలి కవితా ప్రసూనాలు( కడలి ప్రకాశరావు).వారికి నగదు బహుమతులను సభలో అందించారు.సభకు ఈ వేమన అధ్యక్షత వహించారు.వక్తలుగా సురంగి మోహనరావు,జంధ్యాల శరత్ బాబు,ఈ వేమన , బుర్రి కుమార్ రాజు, బలివాడ తేజస్విని ప్రసంగించారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడికి ఎర్రబెల్లి పరామర్శ

నమస్తే హైదరాబాద్ : ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని మాజీ మంత్రి,పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలకుంట్ల వెంకన్నకు ఆరెపల్లి ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో గుండె సంబంధిత వ్యాధితో స్టంట్ వేయగా ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాస్పిటల్ కి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.పరామర్శించిన వారిలో ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సరితా రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు,మాజీ వార్డ్ సభ్యులు నేరెళ్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ దళంలో జోష్...

రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయి రాజకీయంగా ఆటుపోట్లను ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌లో కరీంనగర్‌లో ఆదివారం జరిగిన సిల్వర్‌జూబ్లీ సభ సన్నాహాక సమావేశం ఉత్సాహం నింపింది. అధిష్ఠానం ఆశించిన దానికంటే రెట్టింపు సంఖ్యలో తరలివచ్చారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల నుంచి సుమారు నాలుగు వేల మంది ఈ సన్నాహాక సమావేశానికి హాజరవుతారని అంచనా వేసిన ఆ పార్టీ నాయకత్వం అందుకు తగిన ఏర్పాట్లు చేసింది. అంతకు రెట్టింపు సంఖ్యలో పార్టీనేతలు,శ్రేణులు ఈ సమావేశానికి తరలివచ్చారు. పార్టీ నేతల్లో, శ్రేణుల్లో ఉన్న ఉత్సాహాన్ని చూసిన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీ రామారావు వారిలో మరింత జోష్‌ను నింపేందుకు మళ్ళీ అధికారంలోకి వచ్చేది మనమే... పార్టీ కార్యకర్తలను, నేతలను ఇబ్బంది పెడుతున్నవారిని ఎవరిని వదిలిపెట్టేది లేదు అంటూ మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు ద్వితీయశ్రేణి నేతలకు, కార్యకర్తలకు పదవులు ఇవ్వలేక పోయామని, ఏప్రిల్ 27 నుంచి పార్టీలో కొత్తగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తామని, ప్రజల్లో నిత్యం తిరుగుతూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఉండే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా ప్రాధాన్యం ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు తర్వాత రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు.

# మత విద్వేషాలకు పునాది వేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం

## ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అడుగడుగునా అవహేళన చేస్తున్న మోదీ ప్రభుత్వం
## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం తో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుంది
## ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి





నమస్తే హైదరాబాద్ : :హింసలేని స్వతంత్ర పోరాటంలో విజయం సాధించిన భారత దేశం నేడు మత విద్వేషాలకు బీజేపీ ప్రభుత్వం పునాది వేస్తోందని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాశ్ రెడ్డి లు అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే పిలుపుతో దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ,కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెండు జిల్లాకు ఇంచార్జ్ లుగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,రాయల నాగేశ్వర్ రావు లను నియమించారు.ఈ సన్నాహక సమావేశంలో పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అడుగడుగునా మోడీ ప్రభుత్వం అవహేళన చేస్తుందని మండిపడ్డారు.రాజ్యంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ ప్రజల హక్కులను హరించే కుట్రలో భాగమే అంబేద్కర్ ను అవమానించడమేనని అన్నారు.దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యంగాన్ని పరిరక్షిస్తుందని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగిన భారత దేశం బలమైన రాజ్యంగా విలువలతో కూడిన అభివృద్ధి చెందిన దేశమని అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం, సౌభ్రాతుత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. రాజ్యాంగ విలువలని గౌరవించే విధంగా రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకున్నదని తెలిపారు.భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే మన దేశంలో మతకల్లోలాలు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పట్ల దేశ నలుమూలల నుంచి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మన దేశ భవిష్యత్ కోసం మన నినాదమని అన్నారు. మండల స్థాయి,గ్రామ స్థాయి,డివిజన్ లలో మనమంతా ఒక్కటే రాజ్యాంగం మన హక్కుల పరిరక్షణకు కొరకు నిలువుటద్దమని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.ఏప్రిల్ నెలలో పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన పర్యటిస్తూ రాజ్యంగా విలువలని కాపాడేలా ప్రజలను మరింత చైతన్యవంతులని చేయాలని పిలుపునిచ్చారు. నూతన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పార్టీ విధేయతకు కట్టుబడి ఉన్నారని వారి ఆదర్శాలను,ఆదేశాలను పాటిస్తూ పార్టీ పరంగా పిలుపునిచ్చిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ద్వంద విధానాలపై ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ వీడియోని ఈ సందర్భంగా తిలకించారు.సమావేశ అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో హనుమకొండ,వరంగల్ జిల్లాల మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# మెదక్ కలెక్టర్‌ను చూసిన జనం ఫిదా!

చిన్న ప్రభుత్వ ఉద్యోగం రాగానే కొంతమంది మామూలుగా ఫీల్ కారు. ఇక వారి స్టయిల్ హద్దు అనేది ఉండదు. కానీ ఎప్పుడు బిజీగా ఉండే ఓ జిల్లా కలెక్టర్.. తన సింపుల్ సిటీ అంటే ఏంటో చూపించాడు. తన భార్యతో కలిసి ఒకటి కాదు రెండు 20 కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కారు. మెదక్ నుండి రామయంపేట వరికు సైకిల్ తొక్కుతూ వెళ్లారు. రిటర్న్‌లో సాధారణ వ్యక్తిలాగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.మెదక్ జిల్లా రామాయంపేటలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పర్యటించారు. ఆదివారం(మార్చి 23) ఉదయం మెదక్ జిల్లా కేంద్రం నుండి 20 కిలోమీటర్ల మేర సైకిల్ పై ప్రయాణం చేసిన కలెక్టర్ రామయంపేట ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించారు. మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిశీలించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్టీసీ బస్సులో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్ రాహుల్. తిరిగి మెదక్‌కు సామాన్య ప్రయాణికుడి లాగా తన భార్యతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి మెదక్ వెళ్లారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందున మహిళలు 70% మేర ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నారని తెలిపారు. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఏది ఏమైనా ఓ జిల్లా కలెక్టర్ ఇలా సైకిల్ పై రావడం.. మళ్ళీ బస్సులో అందరితో కలిసి సింపుల్ గా వెళ్లడం చూసి అందరూ షాక్ అయ్యారు





NH paper 24-03-25 (4).pmd 7 3/24/2025, 2:44 AM

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది

## దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కావ్య,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు












నమస్తే హైదరాబాద్ : :మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఆదివారం వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ గల కళ్యాణలక్ష్మి గార్డెన్స్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు,జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు.రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు.మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు.చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, తహసీల్దార్ విజయ్ సాగర్,మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు బాయ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తూల్ల రవి,మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్,గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మహ్మద్ అఫ్సర్, అధికారులు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి,యువత స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

## ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

## ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి



నమస్తే హైదరాబాద్ : :నేటి తరం విద్యార్థి,యువత స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణంలో ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి మాట్లాడుతూ దేశం కోసం విద్యార్థి దశలోనే పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. సామాజిక సేవలు చేసిన మహాత్మా జ్యోతీ రావు పూలే,సావిత్రి బాయి పూలే,అంబెద్కర్,చాకలి అయిలమ్మ లాంటి వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచే పోయారని అన్నాను.గొప్ప మహానుభావుల స్ఫూర్తితో నేటి విద్యార్థి,యువత ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు పుచ్చ సమ్మయ్య,శనిగరపు శ్రీనివాస్,మేరుగు చంద్రమౌళి,చరణ్,అభిలాష్, శ్రీకాంత్,రాజవీరు,అశోక్,అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

నమస్తే హైదరాబాద్ : :పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.హనుమకొండ జక్రియా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ,రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు,ఈవి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.





Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..